1908


పరిత్యాగం
శ్రీ వెంకటేశ్వర రావు


పరిత్యాగం

వచననాటకం

సాహిత్య విశారద

కనకమేడల వెంకటేశ్వర్లు

ఈ నాటకంలో



వెంకట్రామయ్య	ఒక రైతు. విజ్ఞాని.
మోహన్	[illegible] కొడుకు. కాలేజీవిద్యార్థి.
చంద్రం	ఒక కార్మికుని కొడుకు విద్యార్థి.
రమేశ్	మరొకవిద్యార్థి. ఆస్తిపరుడు.
ప్రభాకర్ M.A:	కాలేజీలెక్చరర్. మంచివ్యక్తి.
లక్ష్మి	రైతుకూతురు. కన్య. విజ్ఞానురాలు.

స్థలం — ఒకటౌను.

కాలం:—నవంబరు, 1949 సం॥రం.

0-10-0

Andhra Art Press, Eluru.

పరిత్యాగం

రంగం 1.

సమయం :—సాయంకాలం 5 గంటలు.

[కాలేజీవదలివేశారు. విద్యార్థులంతా వెళ్ళిపోయిన అనంతరం ప్రభాకర్, మోహన్ మాట్లాడుకుంటూ ఉంటారు. మోహన్ చేతిలో పుస్తకాలుంటాయి. ఇద్దరూ నిరుత్సాహం గానే కనిపిస్తారు. మోహన్ ముఖంపై నిశ్చలత్వం, గంభీరత కనిపిస్తాయి.]

మో :—ఏమో ? ఆలోచించ లేకుండా ఉన్నానండి మాష్టారూ ! పెద్దగా చదివి విశేషంగా విజ్ఞానాన్ని సంపాదించి పేరు ప్రఖ్యాతులు పొందాలనే ఆశ—తిన తిండి, కట్టబట్ట లేక ఆకలిమంటల్తో అల్లల్లాడిపోతున్న తల్లిదండ్రుల దైన్యదశ—అబ్బా! తలచుకుంటే హృదయం పగిలిపోతోంది. ఏంచెయ్యాలో ఏమో అర్థంకావడంలేదు. మీరైనా మార్గంచెప్పండి మాష్టారూ !

ప్ర:—వృథాగా ఎందుకు బాధపడతావు మోహన్! నీవేమో మొద్దువుకాదు. మంచి తెలివితేటలుకలవాడివి. ఎలాగైనా ఇంకా చదవడానికి ప్రయత్నించడం... ...

మో :—ఏం ప్రయత్నించడమో-ఆలోచించినకొద్దీ తినడానికి తిండిలేని వాలాంటివాళ్ళు చదువుకోడానికి పూనుకోడం

ప్ర :—అలా అనుకోనకు మోహన్! ఎటువంటివాళ్ళకైనా విజ్ఞానాన్ని సంపాదించడమే ప్రధానలక్ష్యం.

మో :—(మౌనం కాసేపటికి) కావచ్చు.

ప్ర :—(ప్రక్కకుచూస్తూ) నేడు చదువుకునేవాళ్ళకు డబ్బు లేదు. డబ్బున్నవాళ్ళకు చదువురాదు.

మో :—(నిశ్శబ్దం. ఏమోఆలోచిస్తుంటాడు.)

ప్ర :—(మోహన్ వంక చూచి) ఐనా నువ్వు చదువుమానడం నాకేమీ బాగుండలేదు.

మో:—నామీద మీకున్న ప్రేమవల్ల మీరలాఅంటున్నారు కాని మాష్టారూ!......

ప్ర:—అదీనిజమే. చదివేవిద్యార్థినిచూస్తే ఉపాధ్యాయునికి ఎంతోఉత్సాహం, ఆనందం కలుగుతాయి.

మో:—మీరనుకున్నలాగే చేద్దామనుకున్నా. ఇంటిదగ్గర పరిస్థితులు నన్నుసాగనివ్వడంలేదు.

ప్ర :—(నిశ్శబ్దం. మోహన్ వంకచూస్తుంటాడు).

మో :—ఎంతోకాలంనుంచి జబ్బుతో బాధపడుతున్నతల్లి - పెళ్ళీడుకువచ్చిన చెల్లెలు - ఏమీసంపాదించలేని అనారోగ్యస్థితిలోనున్నతండ్రి - వీళ్ళంతా ఏం కా వా లి. (కాసేపుఆగి.) ఇంతవరకు మానాన్ననాకోసం ఎన్నో కష్టాలు పడిందిచాలు. ఇంకా బాధించతలచుకోలేదు. వద్దు - వద్దు నాకీచదువు. చదువుకున్న వాళ్ళంతా సంపాదిస్తున్నారా? తినడానికి తిండిలేక మలమల మాడిపోతున్నారు -ఎందుకీ చదువు - నాకోసం ఎన్నోకష్టాలుపడుతూ, నామీద

ఎన్నో ఆశలు పెట్టుకొని బ్రతుకుతున్న నాతల్లితండ్రుల్ని బాధపెట్టే ఈ చదువు అనవసరం. అంతే. ఇక చదవను. చదవనండి మాష్టారూ!

ప్ర :—అదికాదు మోహన్! చదువు విజ్ఞానంకోసమనేమాట మరచిపోకు. చదువు సంపాదనకోసంమాత్రమే ఐతే దాన్ని విడిచినా ఫర్వాలేదు.

మో :—(ఆలోచిస్తున్నట్లు.) ఔను చదువు విజ్ఞానంకోసమే. ఎంతో విజ్ఞానాన్ని పొంది, పేరుప్రఖ్యాతులు పొందాలనే ఆశతోనే నేను మొదట కాలేజీలో చేరాను. అందుకు తగినట్టుగానే కృషిచేస్తూవచ్చాను – కాని –

ప్ర :—ఆ విషయాలను మాటమాటకు తలచుకొంటూ హృదయాన్ని కల్లోలంచేసికొనకు మోహన్!

మో :—మీరలాగే అంటారుకాని మాష్టారూ! మరి వాళ్లేం కావాలి?

ప్ర :—ఎలాగోఒకలా వాళ్ళగొడవ వాళ్లే చూసుకుంటారు. నీవు కొంతకాలం ఆ విషయం మర్చిపోయావంటే ఇంటర్మీడియెట్ అన్నా పూర్తి ఔతుంది.

మో :—పోనీ వాళ్ళు దూరంగాఅన్నా ఉంటే మర్చిపోయేవాడినేమో. మొన్నటితుపానుకు పాకకాస్తా కూలిపోయింది. నిలవడానికినీడలేక అంతానాదగ్గరికేవచ్చారు. వాళ్ళుపడే బాధల్ని కళ్ళారాచూస్తూ ఎలాసహించగలను చెప్పండి మాష్టారూ!

ప్ర :—(మౌనంగా ఆలోచిస్తుంటాడు.)

మో :—ఉండేది అద్దెకొంపలో. తినడానికి తిండిలేని మేం నెల నెలా అంతఅద్దె ఎలాచెల్లించగలం చెప్పండి? (కాసేపుఆగి) ఆ ఇరుకు మురికికూపంలోనే ఆరోగ్యం సరిగాలేనితల్లి. మందూ మాకూ ఇప్పించడానికైనా డబ్బుశూన్యం. ఇంతవరకూ ఎలాగో నాకేమీ తెలియకుండా కాలంగడుపుతూ వచ్చిన-నాతండ్రి మూలబడినప్పుడు నేను చదువుమానక ఏం చెయ్యను చెప్పండి?

ప్ర :—నాకు తెలుసు మోహన్! నీ సంగతంతా చంద్రం ద్వారా నే నిదివరకే తెలుసుకొన్నాను.

మో :—ఔను. చంద్రం మీకు చెప్పివుండవచ్చు. అంతకంటే పరమమిత్రులు నాకీ లోకంలో ఎవరూ లేరు. నాకెన్నో విధాల సహాయంచేస్తూ వచ్చాడు. ఐనా అతనూ నాలాంటి వాడే. ఒక నిరుపేద కొడుకు. నాకున్నన్ని బాధలు లేక పోయినా ఉన్నబాధల్ని ధైర్యంతో అనుభవించగల శక్తి మంతుడే అతను.

ప్ర :—ఔను చంద్రం స్థితిగతులుకూడా నాకు చాలవఱకు తెలుసు.

మో :—(మళ్ళీ స్వవిషయంలోకి తిరిగి) ఇంతవరకూ నాకు సాయంచేసిన పుణ్యాత్ముల్లింకెంతకాలమని సాయంచేస్తారు? ఇన్నిసార్లు వాళ్ళచుట్టూ తిరగడానికే నాకు సిగ్గేస్తోంది. ఇదివరకు ఇక్కడ నే నొక్కడనే అనుకుంటే ఇప్పుడు నలుగురమైపోయాం. ఎలాబ్రతికేది? ఇంటిభారమంతా తలకు చుట్టుకున్నది. మోయక తప్పేటట్టు లేదు. ఏం చెయ్యమంటారు చెప్పండి మాష్టారూ ?

ప్ర :—ఏం చెప్పమంటావ్ ? నీలాంటి విద్యార్థి బలవంతంగా కాలేజీ చదువుకు స్వస్తి చెప్పాల్సి వచ్చిందంటే చాలా విచారం కలుగుతోంది. ఎంతో మంచిభవిష్యత్తు కల నువ్వు ఈ సమయంలో—ఎటూకాని టైములో చదువు మానుకోనడం నాకేమాత్రం ఇష్టం లేదు.

మో :—ఐతే నన్నేంచెయ్య మంటారు. ప్రస్తుతం జీవితమే ఎంతో బాధాకరంగా ఉంది.

ప్ర :—నిజమే జీవితం కష్టాలతో కూడికొని ఉన్నది. జీవిత మార్గం పూలపాన్పు కాదు. అది ముళ్ళతో కూడుకొని ఉంటుంది. ఐనా వాళ్ళని చూచి భయపడి ఆగిపోవడం నీలాంటి యువకులు చేయవలసిన పనికాదు. ముళ్ళను ఏరి వేస్తుంటూ ఎప్పటికైనా గమ్యస్థానాన్ని చేరి ఆనందాన్ని సుఖాన్ని అనుభవించడమే మీ కర్తవ్యం—.

మో:—మీరుచెప్పింది కాదనను. అది నావొక్కని విషయంలో ఐతే ఇంతగా బాధపడాల్సిన అవసరంలేదు. తల్లి-తండ్రి-చెల్లెలు - ఇంకా ముగ్గురు ఉన్నారు. నాతోపాటు వాళ్ళు కూడా ఎన్నో బాధలు పడాల్సివస్తుంది. నేను చూచి సహించలేను.

ప్ర :—ఔను. ఇప్పటి నీ సమస్య నీ భావిజీవితానికికూడా సంబంధించింది. దాన్ని తేల్చడం అంత సులభంకాదు. ఎంతో జాగ్రత్తగా ఆలోచించు, త్వరపడక నీకర్తవ్యాన్ని నువ్వే నిర్ణయించుకో. అంతకంటే నేను నీకు చెప్పేది లేదు. సాధ్యమైనంతవరకు సాయంచేయడానికి ప్రయత్నిస్తాను.

మో :—సరేలెండి. నేనూ సాధ్యమైనంతవరకు చదవడానికే ప్రియత్నిస్తాను. ఏంజరుగుతుందో మాత్రం చెప్పలేను. ఇక వస్తానండి మాష్టారూ! సెలవు.

ప్ర :—(మర్చిపోయినట్టు.) ఐతే మీనాన్నను కలుసుకోవాలని అనుకుంటున్నా ఈ విషయాన్నిగూర్చి మాట్లాడడానికి.

మో :—మానాన్నను మీయింటికి తీసుకురమ్మంటారా ?

ప్రి :—వద్దు. అనారోగ్యస్థితిలో ఉన్నారన్నావుగా. నేనే మీయింటికి వస్తాను.

మో :—(సంతోషాన్ని చూపుతూ.) ఆ! తప్పకరండి.

ప్రి :—మరి మీయిల్లు నాకు తెలియదుగా!

మో :—ఇదిగో ఇప్పుడే అడ్రిసురాసిఇస్తా. ఆ అడ్రసు ప్రకారం మీరు తేలిగ్గా మాయింటికి రావచ్చు.

[మోహన్ ఒక తెల్లకాగితం తీసి అడ్రసు రాస్తుంటాడు. ఇంతలో చంద్రం ప్రివేశిస్తాడు.]

చం :—ఏమిటి మోహన్ రాస్తున్నావ్ ?

ప్రి :—వాళ్ళ యింటి అడ్రిసు చంద్రం !

చం :—ఎందుకండి మాష్టారూ ?

మో :—మాష్టారు మాయింటికి వస్తారట నాన్నను కలుసుకోడానికి. (అడ్రసురాసిన కాగితం మాష్టారికిస్తాడు.)

ప్ర :—ఇక వెళ్తాను మోహన్! బహుశా ఇవ్వాళో రేపో మీనాన్నను తప్పక కలుసుకొంటాను.

మో :—సరే లెండి మీ యిష్టం.

(లెక్చరర్ వెళ్ళిపోతాడు).

చం :— మాష్టారు మీయింటికి ఎందుకు మోహన్ వచ్చేది?

మో:—నాచదువు విషయం మా నాన్నతో మాట్లాడడానికి.

చం :— ఇంతకూ నీచదువు విషయ మేం తేల్చావు ?

మో :—ఏమో— ఏమీ అనుకోలేదు. తేల్చడానికేమీ పాలుపోవడం లేదు.

చం :—చదువు మాని ఏం చెయ్యాలని ?

మో :—ఎక్కడున్నా ఉద్యోగం చెయ్యడమే.

చం :— ఉద్యోగం చెయ్యడానికైనా అవకాశం ఉంటుందా ? నిరుద్యోగసమస్య ప్రబలిపోయిన ఈ రోజుల్లో ఉద్యోగం దొరకడం సాధారణ విషయంకాదు—అందులోనూ మన లాంటి బీదవిద్యార్థికి దొరకడం మరీకష్టం.

మో :—నిజమే. ఐనా సాధ్యమైనంతవరకు ప్రయత్నించాలి. అప్పటికీ దొరక్కపోతే కూలి చేసైనా కాలం గడపాలి.

చం :—ఇంత చదువూ చదివి కూలి చెయ్యబోతే ఎలా ఉంటుంది చెప్పు ?

మో :—ఎలాఉన్నా తప్పదు. ఆకలిమంటల్ని ఆర్పుకోడానికి ఎంత నీచమైన పనైనా చెయ్యాల్సివస్తుంది. ఒక వేళ కూలి కూడా దొరక్కపోతే అడుక్కునైనా తినక తప్పదు.

చం :—(కొంచెం పరిహాసంగా) మనలాంటివాళ్లకు అడుక్కోబోయినా పెట్టరు.

మో :—(మౌనం).

చం :—(సీరియస్‌గా) విద్యార్థి దశ ఎంతో ఆనందకరంగా ఉంటుందంటారు— కాని మన పరిస్థితి చూస్తే విషాదకర మేమోననిపిస్తోంది.

మో :—ఏ చీకూ చింతా లేకుండా హాయిగా కాలంగడిపే వారికి ఆనందకరమే.

చం :—నిజమే. అది కొంతవరకు ధనికుల కానందకరమే కావచ్చు. ఏ చీకూ చింతా ఉండదు. చదవకపోయినా బాధ లేదు. హాయిగా కాలం మాత్రం గడిచిపోతుంటుంది. కాని మనకో ...

మో :—ఎంతో చదవాలని ఆశ. కాని చదవటానికి తగు అవకాశాలు సౌకర్యాలు లభించవు.

చం :—తినడానికి ఉండడానికికూడ తగు వసతి లేని మనం ఏం చదవగలుగుతాం చెప్పు.

మో :—ఏదెలాగున్నా యింటిదగ్గర పరిస్థితులు బాగుంటే ఎలాగో ఒకలా చదువుకోవచ్చు.

చం :—ఇలా మనలాంటి స్థితిలో బాధపడే విద్యార్థు లెంద రుంటారో?—

మో :—వందలు వేలు ఉంటారు. కాదు. లక్షలుంటారు. ఐనా వాళ్ళగోడు వినేదెవ ? ఉజ్వలభవిష్యత్తులో ఉన్నత ఆశాసౌధాలను నిర్మించుకొని ఉవ్విళ్ళూరుతున్న ఎందరు విద్యార్థులు నాలాగే సందిగ్ధావస్థలో పడి నలిగిపోతున్నారో ఎరుగం గదా—తానొకటి తలిస్తే దైవ మొకటి తలుస్తాడట.

చం:—ఎక్కడి దైవం. దైవమే ఉంటే మన మీలాగు ఉండే వాళ్ళమే కాదు.

మో:—(ఏదో దీర్ఘంగా ఆలోచిస్తుంటాడు.)

చం:—ఏమిటి మోహన్! దీర్ఘంగా ఆలోచిస్తున్నావ్?

మో:—ఏమీ లేదు. ఎంత మరచిపోదామన్నా నాకు యింటి దగ్గర విషయాలు గురుకు రాకపోవడం లేదు.—

చం:—ఆలోచనల్తో హృదయాన్ని పాడు చేసుకోక మరచిపోడానికి ప్రయత్నించు మోహన్?

మో:—ఎంత ప్రయత్నించినా మరుపుకు రావడం లేదు. (ఆగి) జబ్బుతో మంచాన పడివున్న మా అమ్మను తలచుకుంటే గుండె నీరయి పోతోంది.

చం:—మరిచిపోయాను. మీ అమ్మ కెలావుంది?

మో:—అసలు వ్యాధి కంటే మనోవ్యాధి అధికమైంది.

చం:—ఏం?

మో:—నేను బ్రతికుండగానే అమ్మాయికి పెళ్ళి చెయ్యమని ఒకటే గోల. ఛైబితే వినదు.

చం:—కన్నకడుపు మోహన్! పెళ్ళీడుకు వచ్చిన పిల్లను ఇంకా ఇంట్లో ఉంచడం తల్లి సహించ గలుగుతుందా?

మో:—మరేం చెయ్యను చంద్రా. ఇంట్లో దమ్మిడీ లేక బాధపడుతున్న ఈ సమయంలో పెళ్ళి జరగాలంటే ఎలా జరుగుతుంది. నీవే చెప్పు?

చం:—సరేకాని మీ అమ్మకు మావిచ్చే దెంత?

మో :—మందూ లేదు. మాకూ లేదు.

చం :—(ఆశ్చర్యంతో)ఆ! ఇంతవరకు మందే ఇప్పించలేదా?

మో:—మా కెవరిస్తారు చెప్పు చంద్రం? డాక్టర్ను పిలవాలంటే కనీసం రెండు రూపాయలన్నా లేంది మనవంక చూడడు. ఎక్కడినుంచి తేను రెండు రూపాయలు? ఎత్తుకురానా?

చం :—(విచార సూచకంగా మౌనం.)

మో :—(మౌనం.)

చం :—(కాసేపటికి) సిరుపేదల కంతమాత్రం సాయం చేసేవారే లేరా? అంతా కఠినాత్ములేనా?

మో :—అనవసరంగా నిందించకు చంద్రం! ఎవరు సాయం చేస్తారు చెప్పు. ఎవరికివారే యమునాతీరే అన్నట్టు ఎవరి గతి వాళ్ళు చూచుకోవాల్సిన సమయమిది.

చం :—ఔను. ఈ కాలంలో సహాయ సానుభూతులు నశించాయి.

మో :—అదేకాదు. అసలు మానవునిలో ప్రేమ నశించింది. దయ అంతకుముందే అంతరించింది. వాటికి బదులుగా ఈర్ష్య, క్రోధం మానవునిలో పెచ్చుపెరిగిపోయాయి.

చం :—ఆ ఈర్ష్యా క్రోధాలలో పడి మగ్గిపోయేది కూడా మనలాంటి పేదప్రజానీకమే.

మో :—అంతే చంద్రం! అంతే! తప్పక అంతే.

చం :—(మౌనం).

మో :—(ఆలోచిస్తూ అటూ యిటూ తిరుగుతాడు.)

చం :—(తెప్పరిల్లినట్టుగా) ఇంతకూ మీ అమ్మకు మందు సంగతేమిటి?

మో :—ఏముంది?

చం :—మందుకోసం ప్రయత్నిద్దాం.

మో :—చాలా ప్రయత్నం చేశాను. మధ్యాహ్నం తెలుగు క్లాసుకూడా అదే పనిమీద మానివేశాను. కాని లాభం లేకపోయింది.

చం. :—ఆ! మాటల సందట్లో మర్చిపోయాను. తెలుగు క్లాసులో నోటీసువచ్చింది. ఒక వారం లోగా కాలేజీజీతం కట్టాలట.

మో :—వారంలోగానా ?

చం :—ఔను.

మో :—(నిరుత్సాహంగా) ఐనా ఆ విషయాన్ని గూర్చి నాకు ఆదుర్దా దేనికి ? అసలిక కాలేజీకి వస్తానో రానో కూడా తెలియదాయె.

చం :—ఇప్పుడు నువ్వు కాలేజీ మానివేస్తే ఇంతవరకూ కట్టిన జీతమంతా దండగే గా - మూలిగే నక్క మీద తాటిపండు పడ్డట్టు అన్నీ అష్టదరిద్రులకు మనకే దాపురిస్తాయి.

మో: —ఏంచేద్దాం మరి?—(ఆగి) సరేకాని నీవు జీతం కట్ట డానికి డబ్బున్నదా మరి ?

చం :—ఏదీ? మా నాన్న కీ నెల వచ్చినజీతం తుపానుకు పడి పోయినపాక బాగుచేయించుకుంటానికే సరిపోయింది. ఇంకెలా మిగులుతుంది ?

మో :—మరేంచేస్తావ్ ?

చం :—అదేఆలోచిస్తున్నా – ఐనా ఒక వారం గడువుందిగా. అప్పుడే చూస్తాను. తొందర దేనికి ?

మో :—సరే. త్వరగానే చూసుకోవడం మంచిది.

చం :—నే నెలాగో చూసుకుంటాను. ఈ గొడవ కూడా నీ కెందుకు ? నీకున్నది నీకు చాలు.

మో :—చంద్రం ! ఇకమరి యింటికి పోదామా ! మరి అమ్మ కెలాఉందో ?

చం :—అమ్మకు మందు తీసుకోకుండా ఎలా వెళ్తావ్ !

మో :—మరేం చెయ్యను ?

చం :—డాక్టరు కృష్ణారావు గారి దగ్గరికి వెళ్ళి వచ్చావా !

మో :—ఆయన ఉంటే తప్పక మందిచ్చేవాడే.

చం :—ఎక్కడికి వెళ్ళాడు ?

మో :— తెలియదు. నేను వెళ్ళినప్పుడు ఇంటిదగ్గరమాత్రం లేడు.

చం :—ఐతే యిప్పుడు వెళ్ళిరా. ఉంటాడేమో !

మో :—ఐతే నే వెళ్ళొస్తాను. నీ విక్కడే ఉండు.

చం : —ఊఁ.

(మోహన్ వెళ్తాడు.)

చం :—ఎంతసేపట్లో వస్తాడో ఏమో !

(చిరునవ్వుతో రమేశ్ ప్రవేశిస్తాడు. అతని ముఖం అతను హాస్యగాడని చెప్తుంది.)

రమేశ్ :—ఇప్పుడే వస్తున్నాడురా!

చం :—(తిరిగి చూచి) నువ్వాటరా! నేనెవరో అనుకున్నాను.

ర :—నేనే చంద్రిం భైయ్యా! భయపడకు.

చం :—భయపడడ మెందుకు ?

ర :—(నెమ్మదిగా) ఏమోలే. నన్ను చూచి కొంతమంది భయపడుతుంటారు.

చం :—ఎవరాౖ వాళ్ళు ?

ర :—ఎవరో చెప్పాలా ?

చం :—ఊఁ—!

ర : —(నవ్వుతూ) ఎవరో కాదు. మా తెలుగుపంతులుగారే!

చం :—ఏంచేశావేంటి ?

ర :—మొన్న క్లాసులో... ...(ఆలోచిస్తుంటాడు)

చం :—ఏమిటిరా ఆలోచిస్తున్నట్టున్నావ్ ?

ర :—నా రామాయణ మహాగాధకు కథాశ్రిమ మెట్టా చెయ్యనా అని.

చం :—ఎలాగో ఒకలం చెప్పూ.

ర :—ఐతే విను. మొన్నటి క్లాసులో పంతులుగారు ఒక సంధికి సూత్రం చెప్పమన్నారు.

చం :—ఏమిటాసంధి ?

ర:—ఆగరా. తొందర దేనికి? తినబోతూ రూరలరుచు లడుగుతావేం ?

చం :—ఐతేచెప్పు.

ర :—అప్పుడు నాకురాదండి పంతులు గారూ అని జవాబు చెప్పాను.

చం :—ఏమన్నారు ?

ర :— ఆగరా – (ఆగి) ఏం చేశాడంటే నాప్రక్కన వున్న కుఱ్ఱాడితో ఆ సూత్రం చెప్పించాడు.

చం :—ఏమిటిరా ఆ సూత్రం ? (విసుగ్గా)

ర :—నాకు గుర్తున్న దేంటి? నేను ఏకసంథాగ్రాహినికాను.

చం :—సరే. అప్పుడేమైంది ?

ర :—తిరిగి మళ్లీ నన్ను చెప్పమన్నాడు సూత్రం.

చం :—ఊఁ.

ర :—నాకువస్తేగా. రావడాని కసలువింటేనా?

చం :—(నవ్వుతూ) ఏంచేశావ్?

ర :—'చెంపకు చెయ్యి పరంబగుచో కండ్లకు నీరాదేశంబగు' అన్నాను.

చం :—(నవ్వుతాడు.)

ర :— ఇక చూసుకోరా చంద్రం! పంతులుగారు ఒకటే పరుగు – ఒకటే పరుగు.

చం :—(పెద్దగా నవ్వుతూ) ఎందుకురా ?

ర :—నామాటలకు భయమేసిందేమోరా.

చం :—అదీ ఒక గొప్పతనమే?—

ర :—కాదటా? మరి. పంతులు గార్ని క్లాసులోనించి పంపెయ్యలా!

చం :—తర్వాతేం జరిగింది?

ర :—ఇంకా జరిగేదేమిటిరా? పంతులుగారెళ్లి ప్రిన్సిపాలు గారికి మొరపెట్టుకుంటే ప్రిన్సిపాలుగారు రెండురూపాయలు ఫైనేశారు. వెధవరెండురూపాయలు. నాకు సిగరెట్లకయ్యేటంత లేదు. అదొకలెక్కా నాకు?

(గబగబా సిగరెట్ తీసి వెలిగిస్తాడు.)

చం :—అంతేలే. మీలాంటివాళ్ళకదొక లెక్కలోదా? మా చేతికి రెండురూపాయలు రావాలంటే ఎన్నో యాతనలు పడాల్సి వస్తుంది.

ర :—After all రెండు రూపాయలేగదరా — అడుక్కుతినే వాడి దగ్గరైనా వుంటాయి రెండు రూపాయలు.

చం —అడుక్కుతినే వాళ్ళకు ఏం ఫర్వాలేదు. మీలాంటి వాళ్ళకసలే ఫర్వాలేదు. ఎటొచ్చీ మాకే వచ్చిందొచ్చినా!

ర :—మీకేరా?

చం :— అలాగే అంటావు. అవతల సంపాదన తక్కువ. ఇంటిలో అయ్యే ఖర్చు ఎక్కువ ఎవరినైనా ఆశ్రయించడానికి మళ్లీ అభిమానం.

ర :- అలాగే అంటావు లేరా నువ్వు.

చం: - కాక, నిన్న రాత్రి మొన్న తుపాను వచ్చి మా పాకకాస్తా కూలిపోతే దాన్ని బాగుచేయించడానికి మా నాన్న జీత

మంతా సరిపోయె. ఇప్పుడేమో కాలేజీజీతం కట్టాలని నోటీసు వచ్చింది. ఏంచెయ్యను. తింటానికే తిప్పలు పడాలా?—కాలేజీ జీతమే చూచుకోవాలా?—ఎలాగైనా మీలాంటివారిని ఆశ్రయించక తప్పదు.

ర:—ఇంకోవారం గడువుందిగదరా కాలేజీజీతం కట్టడానికి!

చం:—ఉన్నదిలే. ఉన్నా ఈ లోపల ఎక్కడినుంచి వస్తుంది?

ర:—ప్రయత్నించి చూడు. నేనూ ఏమైనా సాయంచేస్తాలే—వీలైతే.

చం:—(మౌనం.)

ర:—ఇక్కడ నుంచున్నావెందుకు చంద్రం? కాలేజీవదలి చాలాసేపైందిగా?

చం:—మోహన్ కొంచెం పనిమీద డాక్టరుగారి దగ్గరికెళ్ళాడు. అతనికోసం నుంచున్నాను.

ర:—మరి యీపూట foot-ball ఆడడానికి రావూ?

చం:—ఏమో ఏంఆటో! ఇంటి దగ్గర పరిస్థితులుచూస్తే చాలా అధ్వాన్నంగా ఉన్నాయి. మీకేం? హాయిగా ఆడుకుంటారు. లేకపోతే ఇష్టం వచ్చినట్టు చేసుకుంటారు.

ర:—కాక నీలా ఎప్పుడూ ఏడుస్తూఉంటామా? అందులో మనం విద్యార్థులం, ఇప్పుడుకాక ఇంకెప్పుడురా ఆనందించేది? ఏంచేసినా విద్యార్థులే చెయ్యాలి. భారతదేశ స్వాతంత్ర్యానికి విద్యార్థులేమూలం అని ఎందరోనాయకులు అన్నారు. ఎందరో ప్రాణాలర్పించారని చెప్పారు. దాంతో

పాటు Students are monkies అని పెద్ద లంటున్నారు. కాబట్టి చస్తే చావాలి లేకపోతే ఆనందం అనుభవించాలి. అంతే మనపని. "చచ్చినా బ్రతికినా సౌఖ్యమ్ముకొరకే."

[అని ఒక చరణం రాగ రూపంలో పాడును.]

చం:—ఔను. ఏదేశ స్వాతంత్ర్యానికైనా విద్యార్థులే మూలం. దేశస్వాతంత్ర్యానికే కాదు—దేశ సౌభాగ్యానికి దేశ శ్రేయస్సుకు విద్యార్థులే పట్టుగొమ్మలు. నేటి విద్యార్థులే రేపటి ప్రభుత్వ రథచోదకులు. అట్టివారి కెందరికో నేడు మాలాంటి గతి పడితే దేశ శ్రేయస్సుకెంత దెబ్బ.

ర:— మీకు పట్టిందేమిటిరా?

చం:—దౌర్భాగ్యం. ఎంత దౌర్భాగ్యం కాకపోతే మోహన్ చదువు మానుకోవలసి వచ్చింది.

ర:—(ఆశ్చర్యంగా) ఆ! మోహన్ చదువు మానుకుంటాడా? ఎందుకు?

చం:—ఇంట్లో తినడానికి తిండి లేక—

ర.—వాళ్ళనాన్న ఏం చేస్తాడు?

చం:—ఇంతవర కెలాగో సంసారా న్నీడ్చుకొచ్చాడు. ఇప్పుడు మూలపడ్డాడు.

ర:—ఐతే మోహన్‌కు చదువు మానాలని ఉందా?

చం:—లేదు. ఇంకా చదవాలని ఉంది. కనీసం ఇంటర్మీడియేట్ అన్నా పూర్తిచెయ్యాలని ఉంది. కాని గత్యంతరం లేక చదువు మానాల్సి వస్తోంది.

ర :—పాపం ! Poor fellow ! !

చం :—ఏం పాపమో !—(నిరుత్సాహంగా రోడ్డువంక చూస్తుంటాడు. ఇంతలో మోహన్ వస్తాడు.)

చం :—(ఆదుర్దాగా) ఉన్నాడా డాక్టరు ?

మో :—లేడు. ఊరుకు వెళ్ళాడట—

చం :—ఐతే ఇప్పుడేం చెయ్యాలి ?

మో :—(నిరుత్సాహంగా) ఇంటికి వెళ్ళాలి.

చం :—మందు లేకుండా నే ?

మో :—మరేం చేస్తాం .

చం:—(ఆలోచిస్తుంటాడు.)

ర :—డాక్ట రెందుకు మోహన్ ?

మో :—మా అమ్మకు జబ్బుగా ఉంది.

ర :—ఐతే టౌనులో డాక్టరే లేడా ?

మో :—డాక్టర్లకేం తక్కువ. కాని డబ్బు లేకుండా ఎవరొస్తారు ?

ర :—ఔను. ఎవరొస్తారు?

చం:—మర్చిపోయాను. దగ్గర్లో నాకు తెలిసిన వైద్యుడొకడున్నాడు. పాపం! చాలా మంచివాడు. ఉంటే పిలుచుకు వస్తా. నీ విక్కడే వుండు మోహన్!

(చంద్రం వెళ్ళిపోతాడు.)

ర:—ఏం! మోహన్! కాలేజీ మానివేస్తావటగా?

మో :—ఏమో ఏమౌతుందో. మానివెయ్యాల్సిన పరిస్థితులొచ్చాయి.

ర :—చంద్రం ఏదో కొద్దిగామాత్రం చెప్పాడు.

మో :—ఏముంది. ఊరు వదలి తల్లిదండ్రులుకూడా ఇక్కడికి వచ్చారు. ఇద్దరూ అనారోగ్య స్థితిలో ఉన్నారు. అమ్మ మరీను. ఒక ఆవేదనతో కుమిలి పోతోంది.

ర:—ఏమిటది?

మో:—నాకు పెళ్లీడుకొచ్చిన చెల్లెలొకటుంది. తాను చనిపోయే లోగా అమ్మాయికి పెళ్ళిచెయ్యమని ఒక టేగొడవ. ఆడవాళ్ళ దొక వింత మనస్తత్వం. చెబితే వినరు. ఈ స్థితిలో పెళ్ళి ఎలా జరుగుతుందిచెప్పు. కట్నాలు కానుకలు ప్రబలి పోయిన ఈ రోజుల్లో దమ్మిడీ లేకుండా పెళ్లి చేసుకొనే వాళ్ళెవరు దొరుకుతారు?

ర :—అదొక పెద్ద సమస్య కాదు మోహన్! కాలం మారి పోయింది. ఇప్పుడు విద్యార్థులు ఇష్టమొచ్చిన వాళ్ళనే పెళ్ళి చేసుకుంటున్నారు. అమ్మాయి మంచిది కావాలే కాని పెళ్ళి చేయడ మనేది పెద్ద సమస్యకాదు.

మో:—నీవనుకొన్నంత తేలిక కాదా సమస్య.

ర :—ఏమీా ఫర్వాలేదు. ఉత్తమభావాలు, మంచిఆదర్శాలు గల ఏ వ్యక్తయినా తప్పక చేసుకుంటాడు. దానికోసం పెద్దగా చింతిల్లాల్సిన అవసరం లేదు.

మో:—ఏమోమరి.

ర:—నీ వెప్పుడుచూచినా విచారంగానే ఉంటావు. కానే పయినా సంతోషంగా ఉండడం నేర్చుకోవాలి మోహన్!

మో:—సంతోషం నేర్చుకుంటే వచ్చేదికాదు రమేశ్! ఆనంద విచారాలు పరిస్థితుల్ని బట్టి కలుగుతుంటాయి. వాటిని అణచుకోడానికి ప్రయత్నించడం ఎవరి తరమూ కాదు. (కాసేపు ఆగి) ఇప్పుడు నాకెంతో ఆశతో ఆనందంతో కాలేజీలో చేరినప్పటిరోజులు గుర్తుకు వస్తున్నాయి. కాని నేటిపరిస్థితులు చదువు మానమని బోధిస్తున్నాయి. ఈ రెంటిమధ్య నలిగిపోయే నాకు ఆనందం ఎలా కలుగుతుంద చెప్పు?

ర :—కాసేపు హాస్యంగా కబుర్లు చెప్పుకుందాం.

మో:—హాస్యపు కబుర్లు చెప్పుకుంటేమాత్రం విచారం పోతుందా?

(ఇంతలో చంద్రం వస్తాడు.)

మో:—ఏం? చంద్రం! మన విషయ మేమైంద?

ర :—ఇందాకటి నుంచి చూస్తున్నా. Foot-ball players ఎవరూ రాలేదే. వీళ్ళ కసలు బుద్ధిలేదు. ఫలానా టైముకు వస్తామనిచెప్పి ఒక్కరూరారు. దీనినే Indian punctuality అంటారు. ఖుశీ ఖుశీగా ఆడుకుందామని వచ్చి దేవుడో అంటూ ఏడుస్తూ వెళ్ళాలి సొచ్చింది. చంద్రం! ఇక నే వెళ్తారా. మోహన్! వెళ్తా.

(కోపంగా అన్నట్టు గబగబా వెళ్తాడు.)

మో:—మన విషయ మేమైంది చంద్రం!

చం:—ఆయన ఇంటిదగ్గర వున్నాడు. ఇప్పుడే రెండునిమిషాల్లో వస్తానన్నాడు. నేను "కాలేజీలోఉంటాను పిలవ" మని చెప్పి నీదగ్గరికి వచ్చాను. పాపం! చాల మంచివాడాయన.

మో:—ఇంతకూ రమేశ్ సంగతేమిటి? నా కిదివర కతనితో పెద్దగా పరిచయంలేదు.

చ :—కొంచెం ఆస్తిపరుడు. చదువు సంధ్యలంటే Interest లేకపోయినా ఆటలలో నిపుణుడు. మన కాలేజి Atheletic Assosiation secretary:— ఫుట్ బాల్ టీం కెప్టెన్ కూడా.

మో:—చదువు సంధ్యల్లేకపోయినా కాస్త మంచివాడు లాగానే కనిపిస్తున్నాడే.

చం:—నేనూ అలాగే అనుకుంటున్నా మరి.

మో :—మంచి ఆదర్శాలు, అభిప్రాయాలు కలిగిన వ్యక్తిలా కనిపిస్తున్నాడు.

చం :—ఐతే కావచ్చు. నాకు జీతానికి డబ్బు కూడా ఇస్తానన్నాడు.

మో:—ఐతే మంచివాడే.

చం :—కొంచెం హాస్యగాడులా కనిపిస్తాడు.

మో:—హాస్యంకూడా వ్యక్తికి ఆనందాన్ని కలిగించే ఒక కళే.

చం:—హాస్యగానికి విచారమనేది ఉంటుందా అని నా అనుమానం.

[కాలేజీ గేటులో నుంచి "చంద్రం!" అని కేక వినబడుతుంది.

చం:—(బిగ్గరగా) ఆ! (ఆగి) అరుగో. డాక్టరుగారు గేటుదగ్గరకు వచ్చి పిలుస్తున్నారు.

మో:—నువ్వుకూడా మా ఇంటికే వస్తావా?

చం:—ఆఁ!

మో:— ఐతే వెళ్దాంపద.

[మోహన్, చంద్రిం [illegible] ముందుకు వేస్తారు. ఇంతలో ఎక్కడినించో ఒక [illegible]గాని విషాదగీతం వినిపిస్తుంది. ఇద్దరూ ఒక్కసారిగా ఆగి తర్వాత వింటూ నెమ్మదిగా వెళ్తుంటారు. ఇంతలో— తెర]

రంగం 2.

(సమయం:—ఉదయం 10 గంటలు.)

[మోహన్ [illegible]. [illegible]. ముందొక చిన్న హాలు. దానికి వెనుక వసారా. వసారాలో మంచం మీద మోహన్ తల్లి పడుకొని ఉంది [illegible] ఉంది. వసారా మాత్రం ముందు [illegible] హాలులో ఒక బెంచీ. ఆ బెంచీ[illegible] శాలువా కప్పుకొని కూర్చొని ఉంటారు. [illegible] చిరిగిపోయిన ఒక దిండు వుంటుంది. ఇ[illegible] ఒక మురికినీటి కాలువ ప్రవహిస్తుంటుంది. [illegible] మురికినీటి గుంట ఉంటుంది. దోమలు [illegible] టుంది. వెంకట్రామయ్యగారు ప్రక్క[illegible] రుగుతారు. ఇంతలో త్వరత్వరగా మోహన్ వస్తాడు.]

మో:—(ఆదుర్దాగా) అమ్మ కెలాఉంది నాన్నా!

వెం:—తగ్గినట్లుందయ్యా!

మో:—మందు తెచ్చాను నాన్నా!

వెం:—పాపం, ఆ వైద్యుడు చాలా మంచివాడులాగున్నాడు.

మో:—ఔను. లక్ష్మి ఎక్కడుంది?

వెం:—అమ్మదగ్గర.

మో:—సరే. [illegible]

[వసా [illegible] చ [illegible]ను.]

వెం:—ఇల్లెక్కడైనా [illegible]!

మో:—ఇంటికోసం [illegible] నాన్నా! కొన్ని
ఇళ్లు ఉన్నా అ [illegible].

వెం:—వైద్యుడు కూడా [illegible] చెప్పాడు.
ఇంటి [illegible]!

మో:—మరేం చే[illegible]న్నా!

వెం:—ఏం చేస్తా[illegible]!

మో:—(తలవంచును.)

[లక్ష్మి [illegible]ంచును.]

ల:—ఏం? అన్నయ్యా! ఎక్కడా ఇల్లేదొరకలేదా?

మో:—(విచారంతో) లేదమ్మా. పొద్దుటినుంచి వెదికాను.

ల:—ఈ దోమలవల్లనే నాన్నగారు జ్వరపడుతున్నారన్నయ్యా!

మో:—మరేం చేద్దాం లక్ష్మి!

("లక్ష్మీ" అని లోనుండి సన్ననిగొంతుక.

(లక్ష్మి వెళ్లిపోతుంది గబగబా.)

మో:—నీ ఆరోగ్యం ఎలాఉంది నాన్నా?

వెం:—నాకేంలే బాబూ! ఇప్పటివరకూ ఫర్వాలేదు.

మో:—నీకూడా మందు తేనా నాన్నా!

వెం:—నేను బాగానే ఉన్నాను. నాకిప్పుడు మందెందుకు?

మో:—(మౌనం.)

వెం:—మరి నీ చదువుమాటేమిటయ్యా! ఇందాకా చదివించి అర్థంతరంగా మానివేయమని చెబుతున్నందుకు నాకే సిగ్గేస్తోంది నాయనా!

మో:—దానికి నువ్వేంచేస్తావునాన్నా! పరిస్థితులలావచ్చాయి.

వెం:—మరి మానివేయతల్చుకున్నావా?

మో:—చదువు మానాలని ఇష్టంలేదు కాని—

వెం:—మరి తప్పదుగా అయ్యా!

మో:—(మౌనం.)

("అన్నా" అని లోనుండి కేక. మోహన్ వెళ్లిపోవును.)

వెం:—ఎంతో కష్టపడి ఎన్నో ఆశల్తో ఇంతవరకు చదివించిన చదువంతా వ్యర్థంకదా!

[ప్రభాకర్ ప్రవేశిస్తాడు.]

వెం:—(లేవబోతాడు.)

ప్ర:—లేవకండి—లేవకండి.

వెం:—(కంగారుగా) అబ్బాయ్! మోహన్! ఎవరోవచ్చారు, చూడు.

(మోహన్ ప్రవేశించును.)

మో:—మీరా రాఅండిమాష్టారూ! కూర్చోండి. ఆ బల్లమీద కూర్చోండి.

వెం :— మీలాంటివారిని గౌరవించడానికి మాయింట్లో కుర్చీలుకూడా లేవు.

ప్ర :—(బెంచీమీద కూర్చుంటూ.) ఫర్వాలేదు లెండి.

(వెంకట్రామయ్య దిండు పైనుంచి లేస్తాడు.)

మో :— వీరు మా మాస్టారు నాన్నగారూ. మంచివారు. నాసంగతి మీతో మాట్లాడడానికని వచ్చారు.

వెం :— మన కోసం చాలా ప్రయాస పడుతున్నారే.

ప్ర :— ఇదీ ఒక పెద్ద ప్రయాసేనా ?

వెం :— మోహన్ ! అమ్మదగ్గరికి వెళ్ళి ఏం కావాలో చూడు నాన్నా.

(మోహన్ వెళ్ళిపోతాడు.)

ప్ర :— మీ పేరేమిటో నాకు తెలియదండి.

వెం :— వెంకట్రామయ్య అంటారు.

ప్ర :— మోహన్ చాలా చురుకైన విద్యార్థి. కాలేజీలో చేరినప్పటినుంచి నేనతన్నెంతో ప్రేమతో చూస్తున్నాను. ఇప్పుడు చదువు మానాల్సి వచ్చిందని అతను నాతో చెప్పినప్పుడు చాలా విచారం కలిగింది. ఆ విషయాన్ని గురించి మీతో మాట్లాడాలని వచ్చాను.

వెం :— వాడి చదువును గురించి ఏం చెప్పమంటారు. పరిస్థితులే నన్నింతవరకు తెచ్చాయి. నా ఆరోగ్యం బాగుంటే నేనింత లక్ష్యపెట్టేవాడిని కాను. రోజు రోజుకీ బలం సన్నగిలుతోంది. ఇక ఇంట్లో పరిస్థితులు చూద్దామా అంటే

మోహన్ తల్లికూడా జబ్బుతోనే ఉంది. ఇక పోతే పెళ్లి కావలసిన పిల్ల ఒకటుంది. (ఒక నిట్టూర్పు.) ఈ స్థితిలో నా చేతిలో దమ్మిడీ లేదు. తినడానికి తిండికూడా లేదు. పస్తులుండాల్సిన పరిస్థితులు వచ్చాయి. నా చేత్తో నేను నా కొడుకు చదువు మాన్పించాల్సిన దుర్గతిపట్టింది. ఏం చెయ్యను. (నిట్టూర్పు.)

ప్ర:—విచారించకండి. ఏం చేస్తాం. కాలం మనది కాదు.

["అద్దెకోసం మీ యింటి చుట్టూ ఎన్నిసార్లు తిరగం?" అని లోనుండి పెద్దకేక.]

ప్ర:—ఏమిటది?

వెం:—ఇంటియజమాని నౌకరు అద్దెకు వచ్చినట్టున్నాడు. నిన్నటికి నెల ఆఖరు. ఇవ్వాళ అద్దెకు తయారు.

ప్ర:—ఇల్లైనా ఏ మాత్రం బాగుండ లేదే—

వెం:—ఇంటిముందు మునిసిపాలిటీ డ్రైను. దాని ముందు మురికినీటి గుంట. దోమలన్నీ ఇంటోనే వుంటాయి. అసలే అనారోగ్యంగా ఉన్న మాకింకా అన్యాయంగా ఉందీ యిల్లు.

ప్ర:—ఎలా ఉంటున్నారండీ ఈ యింట్లో ?

వెం:—ఏం చెయ్యం. తప్పదు. ఉదయం నుంచి వెదికించినా ఎక్కడా ఇల్లు దొరక లేదు. అక్కడక్కడా ఇళ్లు ఉన్నా అద్దె మేం భరించలేనంతగా ఉన్నవట—ఈ ఇంటి అద్దె చెల్లించేటప్పటికే మాప్రాణాల మీదికి వస్తోంది.

ప్ర:—దీని కద్దెంత ?

వెం:—నెల తొమ్మిది రూపాయలు.

ప్రి:—ఔనులో ఇంతకు తక్కువ అద్దెయిల్లు దొరకడం చాలా కష్టం.

వెం:—ఇక మావాడి సంగతేమి టంటారు?

ప్రి:—ఇంకా చెప్పేదేముంది వాడ్ని గురించి. మీకు తెలియందేంకాదుగా. క్లాసులో అన్నిటిలోనూ First marks వాడివే తెలివి తేటలు గలవాడు. చాలా చనువుగా వుంటాడు. టీచర్లందరికీ వాడంటే ఇష్టమే.

వెం:—ఏమోలెండి.

ప్రి:—అటువంటి వాడ్ని చదువుమాన్పించడ మంటే చాలా విచారం కలిగింది. వాడికి చదువు మానాలని ఏ మాత్రం లేదు.

వెం:—ఔను. మానడం వాడికేమీ యిష్టం లేదు.

ప్రి:—అటు వాడికి చదువంటే యిష్టం — ఇటు మీ బాధలు చూడలేకుండా ఉన్నాడు.

వెం:—మరేం చేస్తాడు చెప్పండి.

ప్రి:— ఏం చేస్తాడులే.

వెం:—(నెమ్మదిగా) ఇటు నా ఆరోగ్యం పూర్తిగా చెడిపోయింది ఆటే రోజులు బ్రతుకుతాననికూడా ఆశ లేదు.

ప్రి:—అలా అనుకొని బాధపడకండి.

వెం:—నా స్వంతం చెప్పడానికి బాధేముంది? ఈ లోపల పిల్లల పెళ్ళిళ్ళయితే నా హృదయావేదన కొంత తగ్గిపోతుంది.

అందులోనూ మగవాడికి పెళ్లి కాకపోయినా ఇప్పుడేం ఫర్వాలేదు. ఆడపిల్లకు కాకపోతే ఇతరులు అపనింద లేస్తారు. లోకులు కాకులు.

ప:— ఔను.

వెం:—అందుకనే మోహన్ చదువు మాని ఉద్యోగం చేస్తే మాకు భుక్తి గడుస్తుంది. అమ్మాయిని ఒక ఇంటమ్మాయిగానూ చెయ్యొచ్చు అని నాఆశ. మరి మీరేమంటారు?

ప:—మీ పరిస్థితి చూస్తే వేరే గత్యంతరం లేనట్టు కని పిస్తోంది.

[లక్ష్మి వస్తుంది.]

ల:— నాన్నా! పెరుగమ్మాయి డబ్బుకు వచ్చింది.

వెం:— రేపు రమ్మని చెప్పమ్మా!

ల:—"ఎన్నిసార్లు తిరగడం?" అంటోంది.

వెం:—మరేం చేద్దాం తల్లీ!

[లక్ష్మి వెళ్లిపోతుంది.]

వెం:— ఈ పిల్లే, పిచ్చిపిల్ల.

ప:— సరే మోహన్‌ని కూడా పిలవండి ఆలోచిద్దాం.

వెం:—అబ్బాయ్! మోహన్!

ల:— (లోనుండి) లేదు నాన్నా! ఇప్పుడే వస్తాడు.

వెం:—ఎక్కడికో వెళ్ళినట్టున్నాడు. ఇప్పుడే వస్తాడు లెండి

ప:—(మౌనం.)

[మోహన్ ప్రవేశం.]

మో:—ఎందుకు నాన్నా! పిల్చావట.

వెం:—మీ మాష్టారు పిలవమన్నారు.

ప్ర:—మరి నీ చదువు గొడవేమిటి మోహన్?

మో:—మానివేయడమేనేమో.

ప్ర:—అంతకంటె వేరేమార్గం కనిపించడంలేదు.

మో:—ఇంకేముంది?

ప్ర:—పోనీ యీ సంవత్సరమంతా ఉద్యోగంచేసి వచ్చిన దాంతో వచ్చేసంవత్సరం తిరిగి చదవవచ్చునేమో!

మో:—ఏమో!

వెం:—ఏమో నాయనా! ముందుసంగతెలా చెప్పగలం. రేపు మనది కాదు.

ప్ర:—భవిష్యత్తులో ఆశలుపెట్టుకొనడం యువకుల లక్షణం.

మో:—కావచ్చు.

ప్ర:—(లేచి) సరే. ఇక వెళ్లివస్తానండి. నేనుకూడా మీవాడి ఉద్యోగంకోసం ప్రయత్నం చేస్తాను.

వెం:—(లేచి) ఇప్పుడు ఉద్యోగమైనా దొరుకుతుందో లేదో.

మో:—అదీ ఒక సమస్యే.

ప్ర:—అందుకే నేనూ ప్రయత్నంచేసి చూస్తాను.

వెం:—సరే–నమస్కారమండీ. చాలా ప్రయాసపడ్డారు.

ప్ర:—నమస్కారం. ఇకవస్తా మోహన్!

మో:—(ఏదో ఆలోచిస్తుంటాడు.)

(ప్రభాకర్ వెళ్తాడు.)

వెం :—ఏరా నాయనా! ఇక ఉద్యోగంకోసం ప్రయత్నం చెయ్యొద్దూ.

మో:—వెళ్లాలి నాన్నా!

వెం :—నీవు వెళ్లి ఎక్కడన్నా దొరుకుతుందేమో వెదుక్కో బాబూ! ప్రాణం బాగుంటే కానీపాగి నేనూ ఒటావస్తాను.

మో:—ఎండలో నీ వెందుకు నాన్నా!

వెం :—ఇ టిదగ్గర కూర్చుని ఏంచేస్తాను లే?

మో: —వద్దు నాన్నా! నీ ఆరోగ్యం అసలే బాగుండలేదు.

వెం :—సరేలే బాబూ! నీవు వెళ్లు.

(మోహన్ వెళ్లిపోతాడు.)

వెం :—పాపం! చదువుకుని గొప్పవాడు కావాలని ఎంతాశ వాడికి! (నిట్టూర్పు.)

(రమేశ్ ప్రవేశిస్తాడు. చేతిలో ఒక పేపరు ఉంటుంది.)

ర:—(ప్రవేశించి) మోహన్ ఇల్లు ఇదేనా?

వెం :—ఔను.

ర :—మోహన్ ఉన్నాడా?

వెం :—ఇలావచ్చి బెంచీమీద కూర్చోండి.

ర :—(కూర్చొని) మోహన్ ఉన్నాడా?

వెం :—పొనులో వెళ్లాడు

ర :—ఎందుకు?

వెం :—(తటపటాయిస్తూ) ఉద్యోగం వెదుక్కోడానికి.

ర :—చదువుకు స్వస్తి చెప్పడమేనా?

వెం :—ఆఁ.

ర :—పాపం!

వెం :—అంతకంటె మరోమార్గం కనిపించలేదు.

ర :—ఏంచేస్తాడు మరి.

వెం :—(మౌనం.)

ర :—చంద్రం వచ్చాడా యిక్కడికి?

వెం :—రాలేదీ పూట.

ర :—వీళ్లిద్దరూ మంచిస్నేహితులు. ఎప్పుడూవిడిచిఉండరే!

వెం :—ఔను. చంద్రం చాలా మంచివాడు. ఈ పూట ఎందువల్లనో రాలేదు. ఉదయం కాలేజీ ఉన్నదేమో—

ర :—లేదు. ఇవ్వాళ శనివారంగా.

వెం :—ఔను. మరెందుకనో రాలేదు.

ర :—(ఏదోగుర్తుకు వచ్చినట్టు) ఓహో! ఈ పూట వాళ్లకు Private class ఉందనుకుంటా.

వెం :—(మౌనం.)

ర :—లేక పోతే వచ్చేవాడే.

వెం :—(మౌనం.)

ర:—మరి మోహన్ ఉద్యోగానికి Recommendation ఎవరిది?

వెం :—పేదవాళ్ళకు మాకెవరు దొరుకుతారు బాబూ? ఒక్కడే వెళ్ళాడు.

ర:—ఈ కాలంలో Recommendation లేనిది ఏపనీ జరగదు. కనీసం గడ్డిపరకైనా కదలదు.

వెం:—నిజమే బాబూ! మరేం చేస్తాం?

ర:—అందులోనూ మోహన్ డిగ్రీపుచ్చుకొని ఇన్నాళ్ళయితే ఉద్యోగమియ్యరు.

వెం:—అదీ మా కర్మ! నిరుపేదకీ లోకంలో రవ్వంతైనా గౌరవం లేదు. కష్టాలన్నీ అతని సొత్తే. కానీ—ఏం చేస్తాం. అనుభవించక తప్పుతుందా?

ర:—(ఆలోచిస్తుంటాడు.)

వెం:—ఎవరునాయనా నువ్వు?

ర:—కాలేజీలో చదువుకొంటున్నా. మీ అబ్బాయి క్లాసుమేటునే. అందుకే చూచి పోదామని వచ్చాను.

వెం:—సరే అయ్యా! నీ కెంత ఆస్తి ఉంది?

ర:—చాలా ఉంది.

వెం:—అంటే?

ర:—మా నాన్న ఒక షావుకారు.

వెం:—మావాడికి నువ్వయినా ఉద్యోగం సంపాదించి పెట్టు నాయనా!

ర:—అదే ఆలోచిస్తున్నా.

వెం:—ఎక్కడన్నా ఖాళీలున్నాయా?

ర:—(దీర్ఘంగా ఆలోచన.)

వెం:—ఆలోచించి చూడు బాబూ!

ర:—(ఏదో గుర్తుకు వచ్చినట్టు) ఆ! ఎక్కడో ఎందుకు? మా అన్నయ్య ఈ ప్రాంతం ఇన్సూరెన్సు కంపెనీ మేనేజరు. ఆయనతో చెప్పి ఇన్సూరెన్సు ఆఫీసులో ఉద్యోగ మిప్పిస్తా.

వెం:—ఇప్పుడు నాయనా! మమ్మల్ని రక్షించినవాడవౌతావ్.

ర:—స్నేహితుడికి సంకటసమయంలో సాయం చేయలేనేమిటి?

వెం:—మంచివాడివి నాయనా!

ర:—నేను మంచివాడినని యిదివరకే అన్నారు చాలామంది.

వెం:—ఇంకేం నాయనా!

ర:—ఎంత జీతం కావాలని మీ అభిప్రాయం?

వెం:—ఎంతొచ్చినా చాలు బాబూ! మా పొట్టగడవడమే కావలసింది.

ర:—ఐనా డబ్బంటే ఈ కాలంలో ఆశలేని దెవరికి?

వెం:—ఏమోలే నాయనా! దురాశ దుఃఖం చేటు.

ర:—సరే. మోహన్ "మా అమ్మకు చాలా జబ్బుగా ఉంది"ని చెప్పాడు. ఎలావుంది?

వెం:—తగ్గిపోయి నట్లే—

ర:—లేకపోతే డాక్టర్ని తీసుకువద్దామనుకుంటున్నా.

వెం:—అవసరం లేదులే ఇప్పుడు.

ర:—మోహన్ ఎంతసేపట్లో వస్తాడు?

వెం:—ఏమో — ఎలా చెప్పను నాయనా!

ర :—సరే. రోగినిచూచి వెళ్దా మనుకుంటున్నా.

వెం :—మీయిష్టం.

ర :—ఎక్కడుంది ?

వెం :—లక్ష్మి! లక్ష్మీ!!

(రమేశ్ ఉలిక్కిపడతాడు. లక్ష్మివస్తుంది. రమేశ్ లక్ష్మివంక తదేకదీక్షగా చూస్తుంటాడు. చేతిలోని పేపరుజారిపోతుంది.)

ల :—(సిగ్గుతో) ఏమిటి నాన్నా !

వెం :— ఈయన మీ అన్నతోపాటు చదువుకుంటున్నాడట. మీ అమ్మను చూడడానికి వచ్చాడు. లోనికి తీసికెళ్ళు.

ల :—(రమ్మన్నట్టు తలవంచుతుంది.)

(రమేశ్ లక్ష్మితోపాటు గబ గబా లోనికి వెళ్తాడు.)

వెం :—పైకి పోకిరీ వాడులా కనిపిస్తున్నాడు కాని మంచి వాడేనేమో—

(రమేశ్ వస్తాడు. చివరిమాటలు మాత్రం వింటాడు.)

ర :—నా మంచితనం మీకు తెలియదేమో! మోహన్ని అడిగి తెల్సుకోండి.

వెం :—సరేలే అయ్యా!

ర :—ఇక వెళ్తానండీ. సెలవు.

వెం :—ఊఁ!.

(రమేశ్ వెళ్తాడు. లక్ష్మి వస్తుంది.)

ల: —కొంటెవాడులా కనిపిస్తున్నాడే నాన్నా ?

వెం :—ఏమో ? బురదలోంచి కలువపూవు పుట్టలా? అలాగే ఇతనిలోకూడా మంచిగుణాలు కనిపిస్తున్నాయి. అన్నయ్యకు ఉద్యోగ మిప్పిస్తానని కూడా చెప్పాడు.

ల :— ఏమో —

వెం :—మంచివాడు కాకపోతే మన మంటే అంత శ్రద్ధ దేనికి ?

ల :—అన్నయ్య చదువు మానడం ఖాయమేనా ?

వెం :—ఆ ! అంతకుతప్ప మరేం చేస్తాం చెప్పమ్మా!

ల :—(దీనంగా) మనకోసం అన్నయ్య భవిష్యత్తంతా నాశనమై పోతోంది.

వెం :—మరేం చేద్దాం ?

ల :—చేసేదేముంది.

వెం :—(కొంచెం నవ్వుతూ) మాకోసం కాకపోయినా నీ కోసమైనా వాడు చదువు మానాలి.

ల :—నాకోస మెందుకు ?

వెం :—నీ పెళ్ళి చెయ్యడానికి.

ల :— పెళ్లికిప్పుడు తొందరేంటి నాన్నా! ఇప్పు డనుభవించే బాధలుచాలక ఇంకా అదికూడాఎందుకు ?

వెం:—(ఇంకా కొంచెంనవ్వుతూ) చిన్నప్పుడుఅలాగేఅంటారు.

ల :—(సిగ్గుతో) నాకోసం మీరింత బాధపడడం సహించ లేను నాన్నా!

వెం :—నువ్వేమనుకున్నా లోకులు కాకులు తల్లీ!

ల :—లోకానికి వెళ్ళే ఇకెంతకాలం బ్రతుకుతాం నాన్నా?

వెం :—ఎట్టివాళ్ళకైనా లోకాన్నొదిలిపెట్టక తప్పదమ్మా!

ల :—(కోపంగా) ఓహో! సంతోషం!

వెం :—(తన సేవాగి) అమ్మను చూస్తుండాలి లక్ష్మీ! నేనటు బజారుకు వెళ్ళివస్తాను.

ల : ఎండలో బజారు కెందుకు నాన్నా!

వెం :—ఏం ఎండలే! తక్కువేలే.

ల :—ఐనా బజారు కెందుకిప్పుడు.

వెం :—ఇంటిదగ్గరే కూర్చుంటే ఏం లాభం లేదు. అలా బజారుకు వెళ్తే ఉద్యోగం సంగతేమైనా కనుక్కోవచ్చు.

ల :—అన్నయ్య వెళ్ళాడుగా?

వెం :—వాడెక్కడికి వెళ్ళాడో! నేను ఒకసారి వెళ్తాను.

ల :—(మౌనం.)

వెం :—సరే. వెళ్ళానిక్కడే ఉండమ్మా! అమ్మను జాగ్రత్తగా చూస్తుండు.

(వెంకట్రామయ్యగారు వెళ్ళిపోతారు. లక్ష్మి ఏమో ఆలోచిస్తూ పచార్లుచేస్తుంటుంది. ఇంతలో కుర్చీ వెనుక ఉన్న పేపరు కనిపిస్తుంది.)

ల :—(పేపరుతీసి బెంచీమీద కూర్చొని) పాపం! (నవ్వుతూ) పేపరతనిదనుకుంటాను. మరిచిపోయి వెళ్లాడు.

[పేపరు చదువుతుంటుంది. ఇంతలో చంద్రం వస్తాడు.]

చం :—పేపరెక్కడిదీ చదువుతున్నావ్?

ల :—(లేచిసిగ్గుతో) మా అన్న స్నేహితుడట! ఇక్కడికి వచ్చాడు. అతను మర్చిపోయి వెళ్లాడు.

చం :—ఎవరు ? రమేశా ?

ల :—ఏమో—

చం :—కొంచెం హాస్యగాడలా కనిపిస్తాడు.

ల :—ఔను.

చం :—ఐతే అతనే! ఎందుకు వచ్చాడు ?

ల :—అమ్మను చూడడానికి.

చం :—అప్పుడింటి దగ్గర ఎవరున్నారు ?

ల :—నాన్నగారు.

చం :—ఇప్పుడెక్కడికి వెళ్ళారు ?

ల :—బజారుకు.

చం :—ఎందుకు?

ల :—అన్నయ్యకు ఉద్యోగం విషయమై వాకబు చేయడానికి.

చం :—మోహన్ ఎక్కడికి వెళ్ళాడు ?

ల :—ఉద్యోగం కోసమే.

చం :—ఐతే కాలేజీ మానడం ఖాయమేనన్న మాట!

ల :—ఔను.

చం :—నీ కోసం మోహన్ చదువు మాన్పిస్తున్నావా ?

ల :—ఆమాటనకండి.

చం :—ఎందుకని ?

ల :—నాకోసం కాదు.

చం :—మీ రెవరికోసం ?

ల :—మా అందరికోసం.

చం :—కాదు. ముఖ్యంగా నీకోసమే. నీ పెండ్లి చెయ్యడానికే.

ల :—(సిగ్గుగా) ఎప్పుడూ కాదు.

చం :—ఇప్పుడు చేసుకోవా ?

ల :—చేసుకోను. నాకోసం వాళ్ళు బాధపడాల్సిన అవసరం లేదు.

చం :—ఐతే వాళ్ళు నీ కోసమే బాధ పడుతున్నారు.

ల :—ఎందుకు ?

చం :—సంఘానికి వెఱచి.

ల :—సంఘం గుడ్డిది.

చం :—గుడ్డిది కాబట్టే దానికి భయపడుతున్నారు. మంచిదైతే భయపడాల్సిన అవసరం లేదు.

ల :—కాదు. ఆ గుడ్డి సంఘాన్ని ధిక్కరించాలి.

చం :—అందుకు తగినవాళ్లం మనం కాదేమో—

ల :—అందుకు మనమే తగినవాళ్లం. తినడానికి తిండి, ఉంటానికి ఇల్లు లేని మనలాంటివాళ్లే దాన్నిదిరించాలి. మన కెదురు లేదు.

చం :—అన్నను మించినదానివే నువ్వుకూడా !

ల :—కాక ఇంకా చిన్నపిల్లననే అనుకుంటున్నారా ?

చం :—ఔను.

(చంద్రం లక్ష్మివంక చూస్తాడు. లక్ష్మికూడా సిగ్గుతో చంద్రం వంక చూచి తలవంచుకుంటుంది.)

చం :—ఏదీ పేపరిటివ్ చూస్తాను. ఇవ్వాళటిదేగా ?

ల :—ఆఁ.

[లక్ష్మి పేపరివ్వబోతుంది. ఇంతలో కొంచెందూరంలో నున్న షాపులోనించి ఒక గ్రామఫోను రికార్డు వినబడుతుంది. అది ఒక ప్రేమగీతం. ఇద్దరూ నిశ్చలంగా సిలబడి తన్మయులై వింటుంటారు. అలాకొంతసేపు జరిగిన తర్వాత ఇద్దరి ప్రేమ దృక్కులూ కలుసుకుంటాయి. లక్ష్మిచేతిలోని పేపరు క్రింద పడుతుంది. ఇద్దరిచేతులూ అకస్మాత్తుగా కలుస్తాయి. చంద్రం లక్ష్మిచెయ్యి పుచ్చుకోగానే — తెర.]

రంగం. 3.

సమయం :— సాయంకాలం ౫ గంటలు.

[మోహన్ ఇల్లు. వెనుకటిలాగే ఉంటుంది. బెంచీ ప్రక్కన మాత్రం ఒక మంచినీళ్ళ సూజా, దాని పైన ఒక గ్లాసు ఉంటాయి. మోహన్ తండ్రి దిండుపై తలవుంచి బెంచీ మీద పడుకొని ఉంటాడు. ముఖం ఎండలో తిరిగినట్టు తెల్పుతుంది. ఆయాసంతో బాధపడుతున్న వాడిలా వున్నాడు.]

వెం :—(మూల్గుతూ) అబ్బా!

(లేచి మంచినీళ్లు తాగి మళ్ళీ పడుకుంటాడు.)

వెం:—పొద్దుటినుంచీ తిరిగినా ఎక్కడా ఉద్యోగం జాడ కనిపించలేదు. జ్వరం కూడా వచ్చింది. అబ్బా! (బాధతో మూల్గుతాడు)

(చంద్రం ప్రవేశం.)

చం:—ఏం? అలా ఉన్నారే? జ్వరం వచ్చిందా?

వెం:— ఏమీ లేదు బాబూ! ఈ జబ్బు ఎంతకాలం నుంచో ఉంది. ఏకాస్త పని చేసినా ఆయాసం అధికమై దగ్గుకూడా వస్తుంది. అంతే.

చం:—(మౌనం.)

వెం:—ఈ పూట బజారుకు ఎండలో వెళ్ళి రావడంచేత మళ్ళీ ఆయాసం మొదలు పెట్టింది.

చం:—బజారు కెందుకు వెళ్ళారు?

వెం:—ఉద్యోగం విషయమే తెలుసుకోడానికి.

చం:—పొద్దున లక్ష్మి చెప్పింది. కాని ఎండలో మీ రెందుకెళ్ళారు?

వెం:—ఇంటిదగ్గర ఏమీ తోచక ఊరికే అటు బయల్దేరాను.

చం:—మోహన్ ఇంకా రాలేదా?

వెం:—(ఆయాసంతో) ఇంకా రాలేదు. అబ్బా! (మూల్గును)

చం:—ఆయాసం అధికంగా ఉందనుకుంటాను.

వెం:—(మూల్గుతూ) లేదులే బాబూ!-

చం:—సరే ఆయాసం అధికమైతేమాత్రం చెప్పండి. వెళ్ళి డాక్టరు గార్ని తీసుకువస్తాను.

(కాసేపు ఇద్దరూ మౌనం.)

వెం :—నిన్నటినుంచి [illegible] [illegible] తున్నా. కాని మర్చిపోతున్నా[illegible]. [illegible] పరిస్థితు లెలాఉన్నాయి? మీనాన్న [illegible] లేదు.

చం :—మా నాన్నకి [illegible]? పొద్దుటినుంచి సాయంకాలం [illegible] పనిచెయ్యడం —అక్కడి నుంచి ఇంటికి [illegible] పడిపోయిన ఇంటిని బాగుచేయించడం —

వెం :—మొన్న [illegible] [illegible] ఇల్లుకూడా పడిపోయింది కాబోలు.

చం :—ఔను.

వెం :—మరెక్కడ ఉంటున్నారు?

చం :—ఎక్కడున్నా [illegible] యజమాని గారి నడిగితే [illegible] గడిపాడు.

వెం :—ఔను [illegible]! [illegible] కష్టసుఖాలు వాళ్ళకు వినిపించవు. [illegible] అవి వాళ్ళ కసహ్యాన్ని కలిగిస్తాయి. [illegible] —న చ్చింది.

చం :—అప్[illegible] లేకుండా వున్న మనుష్యుల [illegible] ఆయన తన యింట్లోకి రమ్మన్నాడు.

వెం :—ఉం[illegible]! [illegible] వాళ్ళుకూడా ఉంటారు. అన్ని [illegible] అక్కడక్కడా రత్నాలు కూడా ఉంటాయి.

చం :—ఆ రత్నాల్లాంటి వాళ్ళే మనకెంతగానో ఉపయోగిస్తారు కాని వాళ్ళ మంచిమాటల కంటె మిగిలినవారి కల్ల బొల్లి మాటలే ఎక్కువమందిని ఆకర్షిస్తాయి.

వెం :—కారణం అవి బిగ్గరగా వినిపిస్తాయి కాబట్టే.

చం :—అంతే.

వెం :—ఇంతకూ అసలువిషయం మర్చిపోయాం.

చం :—ఆ! ఏమీలేదు. ఇల్లు ఎలాగో బాగైంది. కాని ఇప్పుడు నా కాలేజీ జీతానికి డబ్బులేదు. అందుకోసం మానాన్న తిరుగుతున్నాడు.

వెం :—ఔను. ఇవన్నీ నేనింతవరకూ అనుభవిస్తూ వచ్చిన బాధలే. తెలియందేముంది?

చం :—అందుకని మా నాన్నకేమాత్రం తీరిక లేకుండా ఉంది. ఇప్పుడు నేనూ ఒకచోటికి వెళ్ళిరావాలి డబ్బుకోసం. మరి ఇస్తారో - ఇవ్వరో - ఇలాగే ఇంతవరకెంతమందినో అడుగుతూ వచ్చాను.

వెం :—విసరగా విసరగా ఒక రాయన్నా తగలదా?

చం :—ఆ ఆశతోనే.

వెం :—సరే. ఎక్కడికో వెళ్ళాలన్నావుగా వెళ్ళిరా బాబూ!

చం :—వెళ్తున్నా బహుశా మళ్ళీ ఇప్పుడే తిరిగివస్తానేమో —

వెం :—ఊఁ.

(చంద్రం వెళ్తాడు.)

వె:—పాపం! ఒకనికి పేదవాడుకు. ఎంతో సాయం చేస్తున్నాడు. ఎప్పటికైనా మాకు మేమే సాయం చేసుకోవాలి కాని ధనికులు సాయంచేస్తారనుకోడం వట్టిభ్రమ.

(లక్ష్మి ప్రవేశిస్తుంది.)

ల:—అన్నయ్య రాలేదే నాన్నా?

వెం:—ఏమో. నాకేం తెలుసమ్మా?

ల:—ఎక్కడ తిరుగుతున్నాడో మరి.

వెం:—ఏమో తిరక్క తప్పుతుందా...

ల:—(మౌనం.)

వెం:—మంచినీళ్ళందించమ్మా!

(లక్ష్మి మంచినీళ్ళిస్తుంది. వెంకట్రామయ్యగారు లేచి తాగుతారు. లక్ష్మి నిరాశగా వెళ్ళిపోతుంది.)

వెం:—పిచ్చిపిల్ల. అన్నతో ఒక ప్రాణం. (కాసేపాగి) లక్ష్మి చంద్రులు భార్యాభర్తలైతే ఎంత బాగుంటుంది. చిలుకా గోరువంకల్లాగుంటారు. (ఆగి) ఏమో. ముందేం జరగబోతోందో? (మోహన్ ప్రవేశించి గ్లాసుతో మంచినీళ్ళు తీసికొని త్రాగుతాడు.)

వెం:—(నిలబడిన మోహన్ వంక చూచి) కూర్చో బాబూ! ఇటు కూర్చో. (మోహన్ నిరాశగా కూర్చోబడతాడు. కాసేపు నిశ్శబ్దం. తర్వాత)

వెం:—(దీనంగా) ఏమన్నా........

మో:—(చిరాకుగా) ఏమీలేదు. వట్టిచేతుల్తో తిరిగి వచ్చాను.

వెం:—అసలెక్కడా ఖాళీలే లేవా!

మో:—లేకేం? ఉన్నాయి కొన్ని.

వెం:--మరింకేం?

మో:--ఖాళీ ఉంటే మనకు [illegible] గా?

వెం:—ఏం?

మో:_-బీదవాళ్ళమని మన [illegible] దీ.

వెం:--మనం ఎవరికైనా [illegible] వాళ్ళకు పనిచేసి పెట్టడమేగా కావలసింది.

మో:—అంతేనా నాన్నా! [illegible] ఎన్ని ఉన్నాయి? కులంగోత్రం, [illegible] సాఫ్రారూ అన్నీ వాళ్లు తెలుసుకోవలసిందే.

వెం :—వాటితో పనేమిటి [illegible]

మో:—ఏముందీ? ఏమీ లేదు. [illegible] తెలుసుకోవలసిందే. అందులోనూ [illegible] Recommendation లేనిదే ఏ పనిజరగదు. [illegible] కావాలి.

వెం :--అవన్నీ భాగ్యవంతు [illegible] మనలాంటి నిరుపేదలకా -

మో:--అందుకనే ఉద్యోగ [illegible] చేసినా దొరక్క పోవడం.

వెం:-ఇంతకూ [illegible]

మో:--చేసేదేము [illegible] ఇలాగే తిరగాలి. అంతకూ దొరక్కపో [illegible] వెయ్యాలి.

వెం:-_ఇంతా చదివింది ఇ [illegible]

మో:__కాక మరేం చేస్తాం.

వెం:—(విచారంగా [illegible].)

మో:—మర్చిపోయాను. రేపు ఆదివారంకూడా. ఆఫీసు లేదుగా ఉంటావు ఇక రేపుకూడా ఆశ వదలుకోవలసిందే.

వెం:—రేపుకూడానా?

మో:—ఊఁ.

వెం:—కాలం గడచి పోతోంది. ఉండేది కొనులోకూడా. సంపాదన లేకుండా ఎలా ఉండగలం?—

మో:—అదే ఆలోచించాలి నాన్నా!

వెం:—మర్చిపోయాను నీతో చెప్పటం. ప్రొద్దున నీకోసం ఎవరొచ్చారు

మో:—ఎవరు?

వెం:—నీ స్నేహితుడట.

మో:—పేరు?

వెం:—అడగలేదు.

మో:—ఎందుకు వచ్చాడు?

వెం:—నీకోసమే. నీవు లేవు. మీ అమ్మను చూచి వెళ్లాడు.

మో:—(ఆలోచన) ఎవరో?—

వెం:—పేరు లక్ష్మికి తెలుసునేమో?

మో:—ఎలా తెలుస్తుంది?

వెం:—మీ అమ్మ అడిగిందేమోనని.

మో:—లక్ష్మీ! లక్ష్మీ!!

(లక్ష్మి వస్తుంది.)

వెం:—ప్రొద్దున మీఅమ్మను చూచివెళ్లినతని పేరు తెలుసా అమ్మా?

ల:—రమేశ్ అట.

మో:—నీకెలా తెలుసు?

ల:—చంద్రంగారు చెప్పారు

మో:—(ఆలోచిస్తూ) అతనెవరో ఎందుకు వచ్చినట్టు—?

వెం:—మంచివాడు లాగానే ఉన్నాడు. ఏదో కంపెనీకి వాళ్ళన్న మేనేజరట. అతనితో చెప్పి నీకు ఉద్యోగమిప్పిస్తానన్నాడు.

మో:—(ఆశగా) ఎప్పుడు రమ్మన్నాడు?

వెం:—నేనడగలేదు.

మో:—సరే. వెళ్తాను. (లేచి లక్ష్మితో) అమ్మకెలా ఉంది లక్ష్మీ.

ల:—కొంచెం తగ్గింది. ఇప్పుడు నిద్రపోతోంది. (లక్ష్మి వెళ్తుంది.)

వెం:—(ఆయాసంగా) గుండెల్లో కొద్దిగా బరువుగా ఉంది. అబ్బా! ... ...

("నాన్నా! నాన్నా!!" అని లోనుండి కంగారుగా కేక.)

మో:—(వెంటనే ఆదుర్దాగా) ఏమిటి లక్ష్మీ?

(గబగబా వె[illegible] లోనికి వెళ్ళాడు. ఒక నిమిషం వరకు లోనుండి [illegible] వినిపిస్తుంది. తర్వాత లోనుంచి చం[illegible] మోహ[illegible] నేలను పట్టుకొని తీసుకువస్తారు. [illegible] వంచుకొని కోపంగా ఉంటాడు.)

వెం:—(కంగారుగా) ఏమిటి మోహన్?

మో:—(కోపంగా) కనిపించడంలా విధవ మొఖం. లక్ష్మిని...

వెం:—(ఆశ్చర్యంగా) ఆ!

చం:—ఏంచేద్దాం మోహన్?

వెం:—చేసేదేము [illegible]! [illegible]దా వదలి వెయ్యక [illegible]

నా:—([illegible]) [illegible] వస్తేల్తున్నాం. ఇక [illegible].

(రమణ్ [illegible])

ర:—(రెండడుగులు ముందుకు వేస్తూ [illegible]గా) సరే. చూస్తాను. ఉద్యోగం దొరకక నిరుపేదలు బాధలు కళ్లారా చూడక పోతానా! (గబగబా వెళ్ళిపోతాడు.)

మో:—(కోపంగా) చంద్రం రాకపోతే పారిపోయేవాడే—

వెం:—నేను మంచివాడనుకున్నాను.

మో:—మేమూ అలాగే అనుకున్నాం.

చం:—వీడిసంగతి నాకింతకుముందే తెలిసింది ఎంతడబ్బైనా. వీడికి చాలదట. పైగా ఉత్తుత్తి అప్పులు! —ఐనా లేత సొరకాయలు మాత్రం బాగా కోస్తాడట.

వెం:—వెధవబుద్ధులు.

మో:—(అంతో విసుగ్గా) ఇక [illegible] సంబంధాన్ని గురించి ఆటక్క ఆశ కూడా కూలిపోయింది.

చం:—(నిరాశగా) [illegible].

వెం:—(విచారంగా) ఇంట్లో [illegible] పెళ్ళికాని పిల్ల ఉంటే, ఇవే తిప్పలు.

చం:—ఆవిషయాన్ని గురించి మీరేం బాధపడాల్సిన అవసరం లేదు. లక్ష్మిని నేను చేసుకుంటాను.

వెం:—(ఆనందాశ్చర్యాలతో) నీవా బాబూ!

వెం:--(నెమ్మదిగా) మీనాన్న [illegible]
చం:--ఆ! నేనిదివరకే చెప్పాను [illegible]
వెం:--(ఆనందంతో) లక్ష్మీ! [illegible]!!
(లక్ష్మి [illegible])
మో:--చంద్రం నీకు భర్త కాబో[illegible]
వెం:--నీకు తగిన వరుడే దొరికాడమ్మా
(లక్ష్మి సిగ్గుతో తల వంచుకుంటుంది.)
వెం:--మోహన్! మీఅమ్మతో చెప్పావా!
ల:--నేనింతకు ముందే చెప్పాను నాన్నా!
వెం:--ఐతే మీరిద్దరూ ఇదివరకే ఆలోచించుకొన్నారన్న మాట.
(అంతా మౌనం. చంద్రం లక్ష్మి దగ్గిరగా వస్తాడు.)
వెం:--మీరిద్దరూ వర్ధిల్లాలి. చిరకాలం వర్ధిల్లాలి.
(ప్రభాకర్ గబగబ వస్తాడు.)
ప్ర:--(తొందరగా) నీకు ఉద్యోగం దొరికింది మోహన్. ప్రిన్సిపాలుగారు నిన్ను రైటరుగా తీసుకుంటానన్నారు.
మో:--(వెంటనే ఆశ్చర్యంగా) నన్నా!
వెం:--(అత్యానందంతో) నిజమేనా! ఆ!!
(ఆనందాన్ని ఆపుకోలేక క్రిందకు పడిపోతాడు. వెంటనే కళ్ళుమూస్తాడు.)
అంతా:--(కంగారుగా) ఆ!
[వెంటనే — తెర.]